
# రాజకీయాలకే కళంకం రాజగోపాల్‌రెడ్డి

- ఉద్యమకారులను అవమానించే రీతిలో ఆయన వ్యాఖ్యలు
- ఉద్యమకారుడైన మంత్రి జగదీశ్‌రెడ్డి, దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించి మాట్లాడుతుండు
- ప్రెస్‌మీట్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో కౌంట్‌లెస్ అని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ అన్నారు. ఇటీవలి కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెరుకు సుధాకర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కోమటిరెడ్డి బ్రదర్స్ జీవితమంతా బ్రోకర్, జోకర్ పనులే చేశారని, వారి వల్ల రాజకీయాలకే కళంకం వస్తుందని తెలిపారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమైనా నకిరేకల్, సూర్యాపేట, తుంగతుర్తిలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిన భాష, ప్రవర్తించిన తీరు అత్యంత అసహ్యకరంగా ఉందన్నారు. దళిత ఎమ్మెల్యేను పట్టుకొని పెండ పిసికే వాడని హేళన చేసిన రాజగోపాల్‌రెడ్డి పీకలు నొక్కే వాడికి మద్దతు ఇస్తుండడం మరింత దారుణమన్నారు. మునుగోడులో ఉప ఎన్నిక తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అధఃపాతాలానికి తొక్కాలని చూసిన రాజగోపాల్‌రెడ్డి పక్కా కమర్షియల్ లీడర్ అని తెలిపారు. దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఉద్యమకారుడు మంత్రి జగదీశ్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. నల్లగొండ జిల్లా ఉద్యమ స్ఫూర్తిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజశేఖర్‌రెడ్డి పాద సేవలో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఉద్యమ నాయకుడు, మంత్రి జగదీశ్‌రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేసిన సత్తా ఉన్న నాయకుడు జగదీశ్‌రెడ్డి అని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాకనీయంమటున్న రాజగోపాల్‌రెడ్డి అసెంబ్లీ ఆయన జాగీర్ కాదన్న విషయం గుర్తించాలన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో శాసన సభ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతి భ్రమించిన రాజగోపాల్‌రెడ్డి పిచ్చి వాడిలా రోడ్లపై తిరుగుతున్నడని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి పనికిరాని వాడితో చర్చలు జరిపే స్థాయి తమది కాదన్నారు. రమేశ్‌రెడ్డికి వయసు అయిపోలేదన్న రాజగోపాల్‌రెడ్డి ఆయనకు ఏమంత వయసు అయిపోయిందని బీజేపీని వీడిండని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన రాజగోపాల్‌రెడ్డిని ఓడించడానికి ఇన్‌చార్జిగా పని చేసిన దామోదర్‌రెడ్డిని ఇప్పుడు పక్కన తిప్పుకోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్‌ను ఎందుకు దించాలో చెప్పే దమ్ము కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా ఉందా అంటూ సవాల్ విసిరారు. ప్రత్యామ్నాయం చూపించాలనుకునే కాంగ్రెస్ నాయకులు ముందు వారి ఎజెండా ఏందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కి ఓబీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాము పోటీ చేసిన చోట గెలవలేని కోమటిరెడ్డి బ్రదర్స్ ఇంకొకరిని ఎలా గెలిపిస్తారని ఎద్దేవా చేశారు. వీరేశాన్ని వీరుడు అన్న రాజగోపాల్‌రెడ్డి అదే వీరేశం హంతకుడు అన్నది నిజమో కాదో చెప్పాలన్నారు. హంతకుడిని వీరుడన్న రాజగోపాల్‌రెడ్డి, కోదండరామ్ సిగ్గు పడాలన్నారు. పిచ్చి రాజగోపాల్‌రెడ్డి గురించి ఆయన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లంల గ్రామస్తులకే బాగా తెలుసన్నారు. చిన్నతనంలో బస్సుపై రాళ్లు వేసి అద్దాలు ధ్వంసం అయితే సంతోషపడే మానసిక రోగి రాజగోపాల్‌రెడ్డి అని ఆ విషయం వారి ఊరిలో ఎవరిని అడిగినా చెప్తారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇప్పటికైనా జాగిర్దార్ రాజకీయాలను బంద్ చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రామ్మూర్తియాదవ్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాలసైదులుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ పాల్గొన్నారు.



కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

# బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

ఆలేరు, నవంబర్ 18 : ఆలేరు పట్టణంలోని 6వ వార్డుకు చెందిన 50 మంది నాయకులు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శనివారం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే తెలంగాణ పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్ గౌడ్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బేతి రాములు, జూకంటి శ్రీకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు జంపాల దశరథ, ఆడపు బాలస్వామి, దాసి సంతోష్, కుండె సంపత్, మహేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో శనివారం మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు సమక్షంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు రాధా కిషన్‌తో పాటు 30 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, మహిళ, మైనార్టీ, యువజన విభాగాల మండలాధ్యక్షులు సోలిపురం అరుణ, ఎండీ అజీమొద్దీన్, శంతన్ రాజు, సత్తయ్య, నవిన్, రవి పాల్గొన్నారు.



టీడీపీ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ జడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు



యాదగిరిగుట్ట: చొల్లేరులో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ అనురాధ



రాజాపేటలో ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె అంజనీరెడ్డి




బొమ్మలరామారం : ప్యారారం ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

# ఇంటింటికీ వెళ్తూ.. సంక్షేమ పథకాలు వివరిస్తూ..

యాదగిరిగుట్ట, నవంబర్ 16 : ఇంటింటికి తిరుగుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలను వివరిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలువాలని కోరుతున్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం జోరందుకున్నది. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.




ఆత్మకూరు(ఎం)లో సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు




గుండాల : సుద్దాలలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గుండాల : వెల్మజాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తుర్కపల్లి : మాదాపురంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : తిమ్మాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు